తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT




సంపుటి: 1 సంచిక: 89 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ సోమవారం 4 -11-2024 వెల: 5/రూ -

## బీసీ కులగణనకు
# డెడికేటెడ్ కమిషన్



- నేడే ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం ఆదేశం
- హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో మంత్రులతో ముఖ్యమంత్రి భేటీ
- కమిషన్ ఏర్పాటుకు నిర్ణయం.. చైర్మన్, ముగ్గురు సభ్యులు!
- చిత్తశుద్ధితో ఉన్నామన్న రేవంత్.. 6 నుంచి రాష్ట్రంలో కులగణన

హైదరాబాద్, నవంబరు 3 : రాష్ట్రంలో బీసీ జనాభా గణనకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బీసీల లెక్కలు తీసేందుకు బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సోమవారంలోగా కమిషన్‌ను ఏర్పాటు చేసి అందుకు సంబంధించిన జీవో జారీ చేయాలని

(మిగతా 2వ పేజీలో)

## వక్ఫ్ సవరణ బిల్లు: చంద్రబాబు ఏ నిర్ణయం తీసుకుంటారన్న దానిపై సర్వత్రా ఆసక్తి



- పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో వక్ఫ్ బిల్లు తీసుకురానున్న కేంద్రం
- ఆ బిల్లుకు మద్దతు ఇవ్వవద్దంటూ చంద్రబాబుకు ముస్లిం నేతల విజ్ఞప్తి
- ఎన్డీయేలో కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీ
- చంద్రబాబుకు ఇబ్బందికరంగా మారిన తాజా పరిణామాలు!

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లు తీసుకువచ్చేందుకు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో, ముస్లిం వర్గాల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో, కేంద్రం తీసుకురానున్న వక్ఫ్ బిల్లును వ్యతిరేకించాలంటూ టీడీపీ ముస్లిం నేతలు ఇటీవల సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం అందించారు. ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రధాన కార్యదర్శి మౌలానా మహ్మద్ ఫజ్లుర్ రహీమ్ ముజాదిది నేతృత్వంలో ముస్లిం నేతలు చంద్రబాబును కలిశారు. వక్ఫ్ సవరణ బిల్లు-2024కి మద్దతు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. మరి, సొంత పార్టీకి చెందిన ముస్లిం నేతల విజ్ఞప్తి పట్ల చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా

(మిగతా 2వ పేజీలో)



## అనుమతుల్లేకుండా టెండర్లు ఎలా పిలిచారు?

### మత్స్యకారుల జీవితాల్లో మట్టికొట్టిన సర్కార్: కేటీఆర్



## రాహుల్ పర్యాటన గంటే..

### ఎన్నికల బిజీ షెడ్యూల్‌లోనూ కులగణన సదస్సుకు..: మహేశ్ గౌడ్



## వంద గజాల లోపు ఇళ్లకు ప్లాన్ అప్రూవల్ అవసరం లేదు: మంత్రి నారాయణ

- విశాఖలో అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష
- 300 గజాలలోపు గృహాలకు సులువుగా అనుమతులు ఇచ్చేలా ప్రణాళికలు




## ఈ నెల 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

తొలి రోజు గవర్నర్ ప్రసంగం.. పది రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు



## వయనాడ్ ప్రజలకు పోరాడే ధైర్యం ఎక్కువ: ప్రియాంక గాంధీ

వయనాడ్: వయనాడ్ ప్రజలకు పోరాడే ధైర్యం ఎక్కువ అని ప్రశంసలు కురిపించారు కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ. ఇదే సమయంలో బీజేపీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. మోదీ ప్రభుత్వం ప్రజాక్షేమం కోసం కాకుండా వ్యాపారవేత్తల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందంటూ కామెంట్స్ చేశారు. వయనాడ్ ఉప ఎన్నికల సందర్భంగా ప్రియాంక గాంధీ

(మిగతా 2వ పేజీలో)

# నీటిపారుదలశాఖ.. సీఈ, ఈఎన్‌సీపై చర్యలు

- రాహుల్‌బొజ్జాను ఆదేశించిన మంత్రి ఉత్తమ్
- 'సీతారామ' ప్రాజెక్టుపై సమీక్షలో.. మంత్రుల ముందే.. సీఈ వర్సెస్ ఈఎన్‌సీ
- నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు.. అధికారులకు మంత్రి ఉత్తమ్ వార్నింగ్

హైదరాబాద్, నవంబరు 3 : నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్(సీఈ) ఎం.శ్రీనివాసరెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్(ఈఎన్‌సీ-జనరల్) జి.అనిల్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆ శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జాను ఆదేశించారు. సీతారామ ప్రాజెక్టులో అనుమత్తుల్లేకుండా డిస్ట్రిబ్యూటరీ నిర్మాణం, అనుబంధ పనుల టెండర్ల నిర్వహణలో జరిగిన తప్పిదాలపై మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో కలిసి.. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అనుమతుల్లేకుండా పనులు చేపట్టడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్ష సందర్భంగా.. డిస్ట్రిబ్యూటరీలు, ఇతర పనులకు పరిపాలనపర అనుమతుల కోసం ప్రతిపాదనలను సమర్పించినా, ఈఎన్‌సీ(జనరల్) సహకరించడం లేదని సీఈ ఆరోపణలు

(మిగతా 2వ పేజీలో)





## ఇది రాజ్యాంగంపై నేరుగా దాడే: వైఎస్ జగన్

- సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టులపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మండిపాటు
- వారిని నిర్బంధించడం ప్రాథమిక హక్కులను కాలరాయడమే
- పోలీసుల అధికార దుర్వినియోగం క్షమార్హం కాదు
- వీటిని ఆపకపోతే హక్కుల పరిరక్షణకు చట్టపరంగా చర్యలు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు

సీరియల్ ప్రకారం రైతుల ధాన్యం తూకం వేయాలి

-కొనుగోలు కేంద్రానికి రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చేలా చూడాలి

-అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం తడిసిపోకుండా టార్పాలిన్ లు సిద్ధంగా ఉంచాలి



సంగారెడ్డి, నవంబర్ 03 (డైలీ రిపోర్ట్): రైతుల ధాన్యం సీరియల్ ప్రకారం తూకం వేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఆదివారం కంది మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన పి ఏ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద రైతుల సీరియల్ రిజిస్టర్ కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకురాగానే రైతుల వివరాలు సీరియల్ ప్రకారం రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆ ప్రకారమే రైతుల ధాన్యం తూకం వేయాలన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తుర్పార బట్టి యంత్రాలు అకాల వర్షాలకు ధాన్యం పడకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉండాలన్నారు. తాలు తప్ప, చెత్త రాకుండా రైతులు తమ పంటలను కోత కోసే సమయంలో మిషిన్ ఆర్ పి యమ్ (రేవల్యూషన్స్ పర్ మినిట్) 18 కన్నా ఎక్కువగా ఉండేలా సర్దుబాటు చేయాలని పేర్కొన్నారు. మిషిన్ ఆర్ పి యమ్ 18 కంటే తక్కువగా ఉంటే పంట సరైన రీతిలో కోతకోబడకుండా సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కాబట్టి మిషిన్ ఆర్ పి యమ్ సరైన విధంగా ఉండటం రైతులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ధాన్యం తేమ శాతం 17 లోపు ఉన్నప్పుడే తూకం వేయాలని సూచించారు. అధిక తేమ ఉన్న ధాన్యా%శీ% నాణ్యత కోల్పోతుందన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని మిల్లులకు తరలించగానే వివరాలను ట్యాబ్ లలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద రైతుల తో మాట్లాడారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కొండలరావు, జిల్లా సహకారశాఖ అధికారి కిరణ్ కుమార్ కలెక్టర్ వెంట ఉన్నారు.

# బీసీ కులగణనకు డెడికేటెడ్ కమిషన్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బీసీ జనాభా లెక్కలను శాస్త్రీయమైన పద్ధతిలో తేల్చేందుకు డెడికేటెడ్ కమిషన్‌ను రెండు వారాల్లో నియమించాలంటూ హైకోర్టు అక్టోబరు 30న ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. బీసీల జనాభాను లెక్కించే పనిని బీసీ కమిషన్‌కు అప్పగించడం చెల్లదని, ఇందుకు రాజ్యాంగంలోని నిబంధనలు అంగీకరించవని పేర్కొంటూ మాజీ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుగా లెక్కలు తేల్చేందుకు ప్రత్యేక కమిషన్ తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో అందుబాటులో ఉన్న మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తోపాటు ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. కులగణన, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో హైకోర్టు లేవనెత్తిన అంశాలపై సమీక్షించారు. అందరి ఏకాభిప్రాయం మేరకు బీసీ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

**బీసీ కులగణనపై చిత్తశుద్ధితో ఉన్నాం..**

బీసీ కులగణనపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ఈ విషయంలో తమ ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఈ నెల 6 నుంచి కులగణన ప్రారంభించనున్న నేపథ్యంలో.. బీసీ రిజర్వేషన్లపై భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా, న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా కోర్టు తీర్పులకు అనుగుణంగా నడచుకోవాలని అన్నారు. కాగా, బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్న



ప్రభుత్వ నిర్ణయాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య స్వాగతించారు. రాష్ట్రంలోని బీసీ సమాజం తరఫున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉందని, బీసీలపై ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని అన్నారు.

**కమిషన్‌కు చైర్మన్, ముగ్గురు సభ్యులు..**

బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను చైర్మన్, ముగ్గురు సభ్యులు, ఒక మెంబర్ సెక్రటరీతో ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఏర్పాటైన రాష్ట్ర బీసీ కమిషన్‌కు కూడా చైర్మన్, ముగ్గురు సభ్యులతోపాటు ఒక మెంబర్ సెక్రటరీ ఉన్న విషయం తెలిసిందే.

## ఇది రాజ్యాంగంపై నేరుగా దాడే: వైఎస్ జగన్

అమరావతి: టీడీపీ నేతల ప్రోద్బలంతో రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియా కార్యకర్తలను పోలీసులు అక్రమంగా నిర్బంధించడాన్ని మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ తన "ఎక్స్" ఖాతాలో తీవ్రంగా ఖండించారు. దీన్ని తక్షణం ఆపకుంటే చట్టపరమైన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. "సోషల్ మీడియా కార్యకర్తలను నిర్బంధించడం అంటే వారి ప్రాథమిక హక్కులను కాలరాయడమే.. రాజ్యాంగంపై ప్రత్యక్షంగా దాడి చేయడమే. టీడీపీ నాయకుల ప్రభావంతో, రాజకీయ ప్రేరేపిత చర్యల్లో భాగంగా సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్టు చేసి, కస్టడీలో వారి పట్ల అమానవీయంగా ప్రవర్తించడం అన్ని ప్రజాస్వామ్య సూత్రాలను తీవ్రంగా ఉల్లంఘించడమే. పోలీసుల అధికార దుర్వినియోగం క్షమించరానిది. భావవ్యక్తీకరణ హక్కులకు విరుద్ధమైనది.

## నీటిపారుదలశాఖ.. సీఈ, ఈఎన్‌సీపై చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. దీనికి ఈఎన్‌సీ స్పందిస్తూ.. తమకు సవివర అంచనాలు(డిటైల్డ్ ఎస్టిమేట్స్) అందలేదని బదులిచ్చినట్లు తెలిసింది. ఈ వివరాలు లేకుండా అనుమతులు ఇస్తే.. అంచనాలు భారీగా పెరిగే ప్రమాదముందని వివరించారు. దాంతో సీఈ పెద్దగా అరుస్తూ.. ప్రభుత్వ ఆదేశాలతోనే టెండర్లను ఆహ్వానించినట్లు బదులిచ్చారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. మంత్రుల ముందే ఒకరినొకరు ఏకవచనంతో పిలుచుకోవడంతో.. ఉత్తమ్ సీరియస్ అయినట్లు సమాచారం. దాంతో.. సీఈ, ఈఎన్‌సీని పిలిపించుకుని, తగిన చర్యలు తీసుకోవాలంటూ నీటిపారుదల ముఖ్య కార్యదర్శి రాహుల్‌బొజ్జాను మంత్రి ఆదేశించారు. కాగా.. సీతారామ ఎత్తిపోతల పథకానికి రూ.7,926.14 కోట్ల అంచనాతో 2016 ఫిబ్రవరి 18న పరిపాలనపర అనుమతులివ్వగా, 2018 ఆగస్టులో రూ.13,057 కోట్లకు పెంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దీనిని తప్పుబటుతూ రాష్ట్ర మంత్రులు తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదే విషయాన్ని గుర్తు చేస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆదివారం సామాజిక మాధ్యమం వేదికగా కేటీఆర్ ఆరోపణలు చేశారు. డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం, ఇతర పనులకు పరిపాలనాపరమైన అనుమతులు జారీ చేయాలని కోరుతూ కొత్తగూడెం సీఈ గత నెలలో నీటిపారుదల శాఖకు ప్రతిపాదనలు పంపించారు. డిటైల్డ్ ఎస్టిమేట్స్, డిజైన్లు, డ్రాయింగ్స్ లేకపోవడంతో వాటిని సమర్పించాలని కోరుతూ ఈఎన్‌సీ(జనరల్) ఆ ప్రతిపాదనలను వెనక్కి పంపారు. గత నెలలో నిర్వహించిన ఓ సమీక్షలో మంత్రులు ఆదేశించడంతో ప్రాజెక్టు అధికారులు తొందరపడి టెండర్లను ఆహ్వానించినట్లు తెలుస్తోంది. పరిపాలనాపరమైన అనుమతులే కాకుండా.. ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా టెండర్లను ఆహ్వానించడం నిబంధనల ఉల్లంఘననే అని నీటిపారుదల శాఖలో చర్చ జరుగుతోంది. అయితే.. మంత్రుల సమీక్ష మినట్స్‌లో.. తక్షణమే టెండర్లను నిర్వహించాలని మంత్రులు ఆదేశించిట్లు స్పష్టంగా ఉందని, అందుకే టెండర్లను పిలిచినట్లు బాధ్యులైన అధికారులు చెబుతున్నట్లు సమాచారం.

## వంద గజాల లోపు ఇళ్లకు ప్లాన్ అప్రూవల్ అవసరం లేదు: మంత్రి నారాయణ

పేద గృహ నిర్మాణదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నగరాల్లో నిర్మించే వంద గజాల్లోపు గృహాలకు ప్లాన్ మంజూరు ప్రక్రియను ప్రభుత్వం మినహాయించింది. ఈ మేరకు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ ప్రకటించారు. అంటే రెండు సెంట్ల లోపు ఇళ్ల నిర్మాణం చేసుకునే వారు ప్లాన్ మంజూరు కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. శనివారం ఆయన విశాఖ జిల్లా ఇన్ చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్‌తో కలిసి జీవీఎంసీ, వీఎంఆర్డీఏ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పేద, మధ్యతరగతి ప్రజల ఇబ్బందులను తొలగించేలా భవన నిర్మాణ అనుమతుల విధానాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. 300 గజాల్లోపు గృహాలకు ఈజీగా ప్లాన్ అప్రూవల్ వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. వివిధ అంశాలపై అధికారులతో మంత్రి చర్చించి పలు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## వయనాడ్ ప్రజలకు పోరాడే ధైర్యం ఎక్కువ: ప్రియాంక గాంధీ

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వయనాడ్‌లో ఆదివారం ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ..'వయనాడ్ ప్రజలకు పోరాడే ధైర్యం ఎక్కువ. వయనాడ్ ప్రజలు అణచివేతదారులకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఏ మతానికి చెందిన వారైనా అందరూ కలిసి జీవించే భూమి వయనాడ్. పజాస్సి రాజా, తలక్కల్ చంతు, ఎడచెన కుంకన్ వంటి నాయకుల స్ఫూర్తి కలిగిన బలమైన చరిత్ర మీకు ఉంది. మీరు ఎల్లప్పుడూ సరైన దాని కోసం పోరాడారు. అణచివేతకు వ్యతిరేకంగా గళమెత్తారు. ఇదే సమయంలో కేంద్రంలోని బీజేపీ సర్కార్‌పై ప్రియాంక సంచలన ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ప్రియాంక.. తన వ్యాపార మిత్రుల కోసమే మోదీ ప్రభుత్వం పనిచేస్తుంది. దేశంలో నిరుద్యోగుల గురించి మోదీ సర్కార్ ఏనాడు ఆలోచించదు. మెరుగైన ఆరోగ్యం, విద్య కోసం కార్యక్రమాలు చేపట్టడం లేదు. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనే బీజేపీకి ఉండదు. ఏం చేసైనా అధికారంలో ఉండాలన్నదే వారి లక్ష్యం. ప్రజలను విడగొట్టడం, విద్వేషాన్ని వ్యాప్తి చేయడం, ప్రజాస్వామిక సంస్థలను నీరుగార్చడం ద్వారా అధికారంలో కొనసాగడమే మోదీ సర్కార్ లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. అలాగే, రాహుల్ గాంధీని విమర్శించడమే బీజేపీ పనిగా పెట్టుకోవడంతో ఆయన ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పుకొచ్చారు.



## డైట్, కాస్మోటిక్ చార్జెస్ పెంపుపై హాస్టల్ విద్యార్థుల హర్షం

**సంగారెడ్డి, నవంబర్ 03 (డైలీ రిపోర్ట్):** ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ హాస్టల్స్ కి డైట్ చార్జెస్, కాస్మోటిక్ చార్జెస్ పెంచటంపై సంగారెడ్డి పట్టణం లోని ప్రభుత్వ బాలుర ఆనంద నిలయం హాస్టల్ మరియు సమీకృత బాలుర వసతి గృహంలో హాస్టల్ విద్యార్థులు ప్లకార్డ్స్ ప్రదర్శనతో మరియు మిఠాయిలు ఒకరికొకరు పంచుకుంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారులు నాగేశ్వరరావు, మల్లికార్జున్ ప్రజా ప్రభుత్వం పెంచిన చార్జెస్ వివరాలను విద్యార్థు లకు వివరించారు. విద్యార్థులకు 2100 రూపాయలు, అదేవిధంగా బాలురకు కాస్మోటిక్ చార్జెస్150, 200 రూపాయలు, బాలికలకు 175, 275 రూపాయలు పెంచినట్లు చెప్పారు. గతం కంటే 40 శాతం పెంపుదల పట్ల విద్యార్థులు వారి సంతొషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దామోదర్ రాజా నర్సింహా ఫోటోలు, అధికారుల ఫోటోలు, పెంచిన చార్జీల ప్లకార్డులు ప్రదర్శిస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సహాయ సాంఘిక సంక్షేమ అధికారి బి శంకర్, నాలుగో తరగతి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన కార్యవర్గం



**హైదారాబాద్ ,నవంబర్ 03:** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ గాయత్రి నగర్ కాలనీ ఎన్నికయిన సందర్భంగా నూతన కార్యవర్గం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలో త్రీఫేస్ కరెంట్, డ్రైనేజ్ ట్రంక్ లైన్, పార్క్ అభివృద్ధి కొరకు రిప్రెసెంటేషన్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు నేనావత్ సూర్యా నాయక్, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, జనరల్ సెక్రెటరీ చైతన్య రెడ్డి, జాయింట్ సెక్రటరీ గంగాధర్, ట్రెజరర్ భరద్వాజ, లీగల్ అడ్వైజర్ రామచందర్, అడ్వైజర్ సభ్యులు జగదీశ్వర్, ప్రసాద్, భాషయ్య, శివరామకృష్ణ, రాములు, కార్యవర్గ సభ్యులు జగదీష్ నాయక్, శ్రీకాంత్, నాగేందర్, నవీన్ కుమార్, రమేష్ మరియు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ పర్యాటన గంటే..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్, నవంబరు 3 : మహారాష్ట్ర, ఝార?ండ్ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నా కానీ.. టీపీసీసీ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కులగణన సదస్సుకు అగ్రనేత రాహుల్ గాంధీ వస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ చెప్పారు. ఈ అంశానికి ఆయన అంత ప్రాధాన్యతను ఇస్తున్నారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని బోయినపల్లిలోని గాంధీ నాలెడ్జ్ సెంటర్లో కులగణనపై సదస్సు జరగనున్న నేపథ్యంలో.. రాహుల్ సాయంత్రం 5 గంటలకు రానున్నారని వెల్లడించారు. బిజీ షెడ్యూల్ ఉండటంతో ఇక్కడ ఆయన గంటసేపు మాత్రమే ఉంటారన్నారు. ఆదివారం గాం?ధీభవన్‌లో ఆ సదస్సు సన్నాహక సమావేశం జరిగింది. ఏఐసీసీ నేత కొప్పుల రాజు, ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ఇందులో పాల్గొన్నారు. మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. కులగణన చేపట్టి ఆయా వర్గాల జనాభా ప్రకారం సంపద పంపిణీ జరగలన్నది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. అందుకే కులగణనను కాంగ్రెస్ ప్రాధాన్య అంశంగా స్వీకరించిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలని కోరారు. బీఆర్‌ఎసలో కొలువుల కొట్లాట మొదలైందని ఎంపీ చామల ఆరోపించారు. కేసీఆర్ రిటైర్ కావడంతో బీఆర్‌ఎసలో అధ్యక్ష పదవి ఖాళీ అయిందని, దాని కోసం బావబామ్మర్దులైన హరీశ్‌రావు, కేటీఆర్‌లు తన్నుకుంటున్నారన్నారన్నారు. అందులో భాగంగానే సర్కారుపై విషం చిమ్ముతూ చెరో దిక్కు ఉరుకులాడుతున్నారని విమర్శించారు. ఏదేమైనా అధ్యక్ష పదవి ఎవరికో ముందు తేల్చుకోవాలన్నారు. పది నెలల కాంగ్రెస్ పాలన, పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనపైన చర్చకు సిద్ధమా అంటూ హరీశ్‌కు సవాల్ విసిరారు. మీడియా ప్రశ్నలకు జవాబు చెప్పాల్సి వస్తుందనే కేటీఆర్, హరీశ్ ఎక్స్ వేదికగా విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామంటూ ఇచ్చిన మాటను సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలోని యాదవుల తరఫున సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈ నెల 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్నాయి. పది రోజుల పాటు అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు ప్రణాళిక తయారు చేశారు. తొలి రోజు గవర్నర్ ప్రసంగం ఉంటుంది. అదే రోజు ఉదయం 10 గంటలకు బడ్జెట్ ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉంది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఈ నెలాఖరుతో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. బడ్జెట్‌తో పాటు ప్రభుత్వం ఇతర బిల్లులను సభ ముందు ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలో ఇప్పటికే పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కసరత్తు చేస్తున్నారు.



# ఏజెన్సీలో గిరిజనేతరులకు హక్కులు కల్పించాలి

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**

మహబూబాబాద్, కొత్తగూడ, నవంబర్ 03(డైలీ రిపోర్ట్): ఏజెన్సీలో గిరిజనేతరులకు హక్కులు కల్పించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం డిమాండ్ నగేష్ చేశారు. ఆదివారం మహబూబాబాద్ కొత్తగూడ మండలం ఎదుల్లపల్లి గ్రామంలో ఎండి షఫీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, గిరిజనేతరుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జాడే నాగోరావ్,కర్మన్ కార్ బ్రేజీలాల్, ఎల్. సంజయ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ఏజెన్సీలో గిరిజనేతరులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పై చర్చించారు. అనంతరం దుర్గం నగేష్ మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజనేతరులు తమ తాతల తండ్రుల కాలం నుండి గిరిజనులతో మమేకమై జీవిస్తున్నప్పటికి రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన హక్కులు వారు పొందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి ఆర్టికల్ 14,19,21 లలో జీవించే హక్కు కల్పించిందని, దేశంలో పుట్టిన ప్రతి పౌరుడు ఎక్కడైనా నివసించవచ్చని అట్టి పౌరునికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉండడానికి ఇల్లు, కట్టుకోవడానికి బట్ట, తినడానికి తిండి, విద్య, వైద్యం, ఉపాధి మొదలైన సదుపాయాలు కల్పించాల్సి ఉందన్నారు. మధ్యలో 1/70 చట్టం, జిఓ 3 తీసుకొచ్చి పూర్వం నుండి నివసిస్తున్న ఏజెన్సీ గిరిజనేతరులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు సమస్యల పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు గెలిచిన తర్వాత పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మంత్రి సీతక్కను, ఎంపీ బలరాం నాయక్ లను కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 5వ, 6వ షెడ్యూల్డు ప్రాంతాల్లో ఉన్న గిరిజనేతరుల జీవన పరిస్థితులపై అధ్యయనం చేసి ఏజెన్సీలో హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజా సంఘాలను కలుపుకొని రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ దర్ణచౌక్, దేశ రాజధాని ఢిల్లీ జంతర్ మంతర్ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి పోరాడుతామన్నారు హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో కొత్తగూడా మండల నాయకులు, రాజేందర్, చెన్నూరు సురేష్ శ్రీనివాస్ ,మల్లయ్య,యాకూబ్ పాషా, కొమ్రేల్లి,మౌలానా, కర్నాకర్, యాకన్న, తిరుమలేష్,కుమార్, రవి, రాజిరెడ్డి,రంజిత్ కుమార్,బోడ సాయి,వెంకన్న,సంపత్, లింగన్న,సాయి, జంపన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పన్నాల కృష్ణారెడ్డి నూతన గృహప్రవేశ మహొత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం / బడాంగ్పేట్ మున్సిపల్ నవంబర్ 3(డైలీ రిపోర్ట్):** మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ పన్నాల కృష్ణారెడ్డి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామం కింగ్స్ వే గేటెడ్ కమ్యూనిటీలో నూతనంగా నిర్మించిన విల్లా గృహప్రవేశ మహొత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే పాల్గొని కృష్ణారెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ సిఐ ఔదార్యం..తల్లి దూరమైన పసి బాబు పాల కోసం ఆవు దూడ అందజేత

**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ పరిధిలోని తల మడుగు మండలం పల్లి బి గ్రామానికి చెందిన మేస్రం రేణుకా అనే ఆదివాసి గర్భిణీ మహిళ ఇటీవల బాబుకు జన్మనిచ్చి అనారోగ్యం తో మృతి చెందడం తో బాబు పాలకోసం, పోషణ కోసం ఇబ్బందులు తెలుసుకున్న ఇచ్చోడ సిఐ భీమేష్ పసి బాబు తండ్రి మెస్రం మారుతి ని ఇచ్చోడ గోశాల కు శనివారం పిలిపించి బాబు పాల కోసం..పోషణ కోసం ఆవు దూడ ను అందజేశారు.సిఐ గారు చేసిన ఈ సహాయానికి మారుతి సిఐ గారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇచ్చోడ గోశాల నిర్వాహకులు ఐద రాజేష్ తది తరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ అమలులో జాప్యం వద్దు

**ఈ నెల 07వ తేదీన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్న రాక**

**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మాదిగల ధర్మయుద్ధ మహాసభకు వేలాదిగా తరలి విజయవంతం చేద్దాం**

**ఎం ఆర్ పి ఎస్ కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నెజంబయ్య మాదిగ ...అన్ని రకాల ఉద్యోగ నియామకాలు వాయిదా వేయాలి.**

**ఈ నెల 07వ తేదీన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మాదిగల ధర్మయుద్ధ మహాసభ సదస్సు.. ప్రతి గ్రామం నుండి వాహనాలు సిద్ధం చేసుకోవాలి**



సంగారెడ్డి ,గద్వాల / (డైలీ రిపోర్ట్):ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాప్యం చేసే వైఖరిని మానుకోవాలని ఎమ్మార్పీఎస్ కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నెజంబయ్య మాదిగ డిమాండ్ చేశారు. ఎం ఆర్ పి ఎస్ కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణను అమలు చేయడంలో తెలంగాణను దేశంలో మొదటి స్థానంలో నిలబెడతామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని అన్నారు.ఎలాంటి మాటలు చెప్పకుండా ఆచరణలో చిత్తశుద్ధి ప్రదర్శించి ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకువచ్చిన మొదటి రాష్ట్రంగా హర్యానను నిలబెట్టిన ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ నిబద్ధత కలిగిన నాయకుడు అని అన్నారు. అన్ని ఉద్యోగాల నోటిఫికేషన్ లకు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేస్తామని ప్రకటించి 11062 టిచర్ పోస్టులను వర్గీకరణ లేకుండా భర్తీ చేసి మాదిగలకు ముఖ్యమంత్రి ద్రోహం చేశాడని అన్నారు.ఇప్పటికీ మాలలకు వత్తాసు పలుకుతూ ఉద్యోగాలన్ని దోచి పెట్టే కుట్రను చేస్తున్నాడు. ఈ కుట్రను ఎదుర్కోవడానికి మాదిగలు సిద్ధం కావాలని అన్నారు.అందుకోసం ఈ నెల 07 వ తేదీన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జరిగే మాదిగల ధర్మాయుద్ధ సదస్సు నిర్వహిస్తున్నామని , ముఖ్య అతిథిగా శ్రీ మంద కృష్ణ మాదిగ గారు పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సు తెలంగాణ రాష్ట్రం మొత్తం మనవైపు చూసేలా రేవంత్ రెడ్డి వణుకు పుట్టించేలా ప్రతి గ్రామం నుండి వాహనాలు సిద్ధం చేసుకోని పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




## సక్సెస్ షోటోకాన్ కరాటే ఛాంపియన్షిప్ 2024 పోటీలను ప్రారంభించిన శ్రీరాములు అందెల

**ఆత్మస్థైర్యానికి కరాటే చాలా ముఖ్యం - శ్రీరాములు అందెల**

**మహేశ్వరం/బాడాంగ్ పేట్, నవంబర్ 3(డైలీ రిపోర్ట్ ) :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని చిప్ప వెంకటేశం ఫంక్షన్ హాల్ లో 7వ సక్సెస్ షోటోకాన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ కరాటే ఆత్మస్థైర్యానికి, మనోధైర్యానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం శ్రీరాములు గారు పోటీల్లో గెలుపొందిన వారికి మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ ను అందజేశారు. అలాగే క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులంతా మునుముందు దేశానికి ఉపయోగపడే విధంగా తమ ప్రతిభను చాటి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ బిజెపి మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి , నిర్వాహకులు చంద్రశేఖర్ , అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# విత్తన రైతును ఆదుకుంటాం

**మన విత్తనాలను - మనమే కొనుగోలు చేద్దాం**

**పంట కొనుగోలుకు రైతుతోనే ప్రత్యక్షంగా ఒప్పందం చేసుకుంటాం**

**నాణ్యమైన విత్తనాలను అన్ని ఆగ్రో సెంటర్లలో అందుబాటులో ఉంచాలి**

**తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి**



ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో : ఆదిలాబాద్ జిల్లా రైతాంగం రబీ సీజన్లో విత్తడానికి నాణ్యమైన శనగ విత్తనాలను అన్ని ఆగ్రోస్ సెంటర్లలో అందుబాటులో ఉంచామని ప్రైవేటు విత్తన కంపెనీల ఉచ్చులో పడి మోసపోకుండా ఉండాలని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి సూచించారు.బోథ్ మండల కేంద్రంలో గల ఆగ్రోస్ సెంటర్ ను సందర్శించి తెలంగాణ సీడ్స్ విత్తనాల అమ్మకం గురించి ఆరా తీశారు, అక్కడే రైతులతో మాట్లాడుతూ తెలంగాణ విత్తనాలు అభివృద్ధి సంస్థకు విత్తనాల కోసం, సాధారణ అమ్మకం సంబంధించి మధ్య దళారుల నమ్మకుండా ప్రత్యక్షంగా రైతులతోనే ఒప్పందం చేసుకొని రైతులను లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు అధికారులను గ్రామాలకు పంపి రైతులకు మరింత అవగాహన కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, తెలంగాణ సీట్స్ రీజియన్ మేనేజర్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పిఏసిఎస్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# టీ యూడబ్ల్యూజే అధ్యక్షునికి సన్మానం

**సంగారెడ్డి, నవంబర్ 03(డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి జిల్లా (టీయూడబ్ల్యూజే- ఐజేయు) తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షుడు బండారు యాదగిరిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రమాణస్వీకారం వైకుంటపురం శివారు వాసవి మహాసంస్థాన్ ప్రాంగణంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత, రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షుడు తోపాది అనంత కిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షుడు బండారు యాదగిరిని శాలువా కప్పి సత్కరించారు మేమెంటో అందజేశారు. సంఘానికి, జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడుతున్నందుకు అభినందించారు. వాసవి మాత ఆశీస్సులతో మున్ముందు మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. తనకు జరిగిన సత్కారానికి యాదగిరి ధన్యవాదాలు తెలిపారు.జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మునిగాల మాణిక్ ప్రభు,నూతనంగా



ఎన్నికైన పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్, ప్రెసిడెంట్ చంద్రశేఖర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి నామాభాస్కర్, కోశాధికారి ఆమెటి భాస్కర్, పూర్వ అధ్యక్షుడు పాంపాటి కృష్ణమూర్తి, ఆమెటి పాండయ్య, వాసవి క్లబ్ ముఖ్యులు చందా శ్రీధర్ పుల్లూరు ప్రకాష్ ఇరుకుల ప్రదీప్, కుందారం రాజయ్య, ఆమేటి మహేందర్ పుట్నాల లక్ష్మణ్, తాసిల్దార్ సతీష్, మాచర్ల సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ ఎటుచూసినా కల్తీ వ్యాపారం కిరాణా షాపుల్లో, సూపర్ మార్కెట్లో, బేకరీలలో, కూరగాయలలో, పండ్లల్లో, పూలల్లో, పాలల్లో, నూనెలో, గుడ్లలో, కోళ్లల్లో మేకలలో, ఎటు చూసినా కల్తీ దందా జోరుగా సాగుతుంది.బియ్యం పిండికి రంగులు కలిపితే అది పసుపు పాలపొడిలో నీళ్లు కలిపితే చిక్కటి పాలు అరటి కాడ గుజ్జుతో అల్లం వెల్లుల్లి పేస్టు రసాయన రుద్దుతూ నిగనిగలాడి పండు నాణ్యం లేని మున్నితో బిరియాని నూడిల్స్ నాన్ వెజ్ పీపుల్ అబ్బో ఇలా కాదేది కల్తికి అనహరం అన్నట్లుగా ఉందిప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా కేటుగాళ్లు కల్తీపాలతో సొమ్ము చేసుకుంటున్నారు.. తాజాగా ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో కల్తీ పాలు తయారుచేసి ఇదిలా ఉంటే కల్తీ పాలల్లో ప్రాణాంతకమైన రసాయనలతోనూ కలపడం ఆందోళన కలిగిస్తుంది ఆవుల నుండి లేదా గేదెల నుండి తీసిన పాలను స్వచ్ఛమైన పాలు అంటారు.





# ఇచ్చోడ లో అంత...
# కల్తీమయం..!


- ప్రజల జీవితాలతో చెలగాటం..!
- ఎక్కడ విన్నా ఇదే మాట...
- తిండి దగ్గర నుంచి అన్ని కల్తీలే
- బ్రాండ్ల పేరట దగా... ఇష్టం ఉన్నోళ్లు ఇష్టం ఉన్నంత రేట్ల దగా..
- ఆహార కల్తీ.... రోగాలతో కుస్తీ
- ఉప్పు నుంచి పప్పు దాకా కల్తీ..
- కుకింగ్ ఆయిల్ నుంచి... హెయిర్ ఆయిల్ దాకా
- ప్రతి వస్తువు కల్తీయే..
- బియ్యంలో రాళ్లు కలిపే కాలం పోయింది..
- బియ్యమే కల్తీ చేస్తున్న కాలం వచ్చింది
- కల్తీ లేని వస్తువు పేరు చెప్పలేం..
- మంచినీటినుంచి.... మందుల దాకా కల్తీలే

**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ ఎటుచూసినా కల్తీ వ్యాపారం కిరాణా షాపుల్లో, సూపర్ మార్కెట్లో, బేకరీలలో, కూరగాయలలో, పండ్లల్లో, పూలల్లో, పాలల్లో, నూనెలో, గుడ్లలో, కోళ్లల్లో మేకలలో, ఎటు చూసినా కల్తీ దందా జోరుగా సాగుతుంది.బియ్యం పిండికి రంగులు కలిపితే అది పసుపు పాలపొడిలో నీళ్లు కలిపితే చిక్కటి పాలు అరటి కాడ గుజ్జుతో అల్లం వెల్లుల్లి పేస్టు రసాయన రుద్దుతూ నిగనిగలాడి పండు నాణ్యం లేని మున్నితో బిరియాని నూడిల్స్ నాన్ వెజ్ పీపుల్ అబ్బో ఇలా కాదేది కల్తికి అనహరం అన్నట్లుగా ఉందిప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా కేటుగాళ్లు కల్తీపాలతో సొమ్ము చేసుకుంటున్నారు.. తాజాగా ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో కల్తీ పాలు తయారుచేసి ఇదిలా ఉంటే కల్తీ పాలల్లో ప్రాణాంతకమైన రసాయనలతోనూ కలపడం ఆందోళన కలిగిస్తుంది ఆవుల నుండి లేదా గేదెల నుండి తీసిన పాలను స్వచ్ఛమైన పాలు అంటారు. కల్తీ పాల విషయానికి వస్తే ఇందులో చిక్కదనం కోసం యూరియా సన్ఫ్లవర్ ఆయిల్ ఇలాంటి వాటిని కలపడం వల్ల పాలకు చిక్కదనం వస్తుంది. ప్రస్తుతం.. కల్తీ పాలను కీటకాలు అదేవిధంగా తయారుచేస్తున్నారు. అక్కడ కల్తీ పాలు పెరుగు తయారీ కోసం డిటర్జెంట్ స్టార్చ్ యూరియా వాడినట్లు తెలుస్తోందికల్తీ ఈ మాట వింటేనే ప్రజల గుండెలు మంటుంది.. ఆయన ప్రజలు చేయగలిగిందేమి లేక కల్తీలను కూడా లెక్కచేయకుండా సరిదిద్దుకపోతున్నారు దాని నీటి నుంచి తిని తిండి దాకా అన్నీ కల్తీ అని తెలిసినా చేసేదేమీ లేక కల్తీ అనే పదమే లేకుండా నాలుగు వేలు నోట్లోకి వెళ్లడం లేదంటే అతిశయోక్తి కాదు ప్రభుత్వాలకు పట్టింపు లేదు చట్టానికి తీరికలేదు దాంతో సామాన్యుడు కల్తీల మీద పోరాటం చేసే శక్తి లేక ఉరుకులు పరుగుల జీవితంతో తనకు తాను నిందించుకుంటూ బతుకులేడిస్తున్నాడు. కారణం తన ఆశక్తత తన అసమర్ధత తన శక్తిహీనత బతుకు పోరాటంలోనే అలసిపోతున్న సగటు వ్యక్తి వ్యవస్థల మీద పోరాటంలోనే చేసేందుకు జంపుతున్నాడు ఒకప్పుడు తప్పును తప్పని నిలదీసేందుకు వెనుకాడే వారు కాదు కానీ ఇప్పుడు తప్పును తప్పని చెప్పడానికి వెనుకాడుతున్నారు ఒక రకంగా చెప్పాలంటే భయపడుతున్నారు.మన వంటకాలలో ఎక్కువగా ఉపయోగించింది నూనె కొన్ని రోజులుగా వంటనూనె ధరలు విపరీతంగా పెరిగిపోక ఇప్పుడు ధరలు దిగి వచ్చాయి.. లీటర్ వంట నూనె ప్యాకెట్ దాదాపు ఒక 100 20 నుంచి ఒక 10050 లోపే ఉంది ధర ఎంత ఉన్నా కొనడం మాత్రం తప్పనిసరి ఎందుకంటే నూనె లేనిది వంటలు చేయలేదు. ఒకవైపు ధరలు మండిపోతుంటే మరోవైపు కల్తీ నూనెలో మార్కెట్లోకి ఇబ్బందిగా వచ్చి చేరుతున్నాయి నకిలీ వంట నూనెలు అమ్ముతూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు మోసగాలి అవతారాలను హాజరు చేసుకుని కొందరు మోసగాళ్లు కల్తీ నూనెలు తయారు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు ప్రస్తుతం ఆహార పదార్థాలలో కల్తీ అనే ప్రధాన సమస్యగా మారింది కల్తీ ఎంత చెప్పి పెట్టినా ఏదో విధంగా మార్కెట్లోకి వస్తూనే ఉన్నాయి. ఆహార కల్తి వల్ల మనకు తెలియకుండానే పలు రోగాలు దారి చేరుతున్నాయి ఇలాంటి కల్తి నూనె వల్ల ఎన్నో రోగాలు చుట్టుముట్టి ఆసుపత్రులు చూపు తిరగాల్సిన పరిస్థితి వస్తుంది. అయితే నూనె కల్తీ ఉందా లేదా అని తెలుసుకోవడం





ముఖ్యం. మన ఇంట్లోనే చిన్నప్పటి ట్రిక్ వల్ల వంటల్లో నూనె కల్తీదా మంచిదా అనే విషయాన్ని తెలుసుకోవచ్చు.పారిపోతున్నాడు అలా జీవితంలో సర్దితికపోవడం మేలనుకుంటున్నాడు. పిరికితనం అలవాటు చేసుకుంటున్నాడు తనను తాను మోసం చేసుకుంటున్నాడు ఇది సమాజంలో ఒక్కరి పరిస్థితి కాదు సామాన్య ప్రజల నుంచి మొదలు ప్రభుత్వలతో కీలక భూమిక పోషిస్తున్న పాలకులు కూడా పట్టించుకోవడం మానేశారు అందుకు కారణాలు కూడా ఉన్నాయి రాజకీయ పార్టీలకు ఫ్రెండ్స్ కావాలి పాలకులకు ఆస్తులు కావాలి అంటే వ్యాపారులను వసూలు చేసుకోవాలి అంటే వ్యాపారుల వారి కన్నాసన్నాలు ఉండాలి ఇంతకుమించి పెద్దగా ఆలోచించడానికి ఏమీ లేదు ఆయన ఆ పాలకుల కి కల్తిని సేవిస్తున్నారు భుజిస్తున్నారు పేరు పెద్ద ఊరు దిబ్బ అన్నట్లు మనం ఉదయం లేచి నుంచి పడుకునే వరకు ప్రతిదీ కల్తినే వాడుతున్నాం. ఉదయం లేచిన వెంటనే తాగే నీళ్లు కల్తీ కానీ వాటిని కొనుగోలు చేసి మరి తాగుతున్నాం సముద్రం నుంచి నేరుగా వచ్చే ఉప్పులో దూరం చేసుకున్న మార్కెట్లో కనీసం అలాంటి ఉప్పు విక్రయాలు కూడా ఎప్పుడూ ఆగిపోయాయి జనాలు కొనడం మనీషా వ్యాపారుల అమ్మడం మానేశారు ఒకప్పుడు అల్లం వెల్లుల మన సాంప్రదాయ ప్రకారం వాడకపోయేవారు ఇప్పుడు పైత్యం చేసే అల్లం వాడేవారు కానీ వెల్లుల్లి తప్పక వాడుతుండేవారు. కానీ ఇప్పుడు అల్లం వెల్లుల్లి లేకుండా వంటలు చేయడం లేదు దాంతో ఈ వ్యాపారం కూడా పెద్ద పెద్ద కంపెనీలకు కాసుల వర్షం కురిపిస్తుంది అయితే ఇక్కడ పాడైపోయిన అల్లాన్ని వెల్లుల్లిని పేస్టులు చేసి అందులో యాసిడ్ లాంటి భయంకరమైన కెమికల్స్ కలిపి నిలువ చేస్తున్నారు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు ఇక మన సాంప్రదాయ తినబడరాలు నీతి మిఠాయిలు అంటే అందరికీ ఎంతో ఇష్టం ఇటీవల అని ఓ స్వీట్ తయారీదారులు పైకి మాత్రం పూర్తిగా ఆర్గానిక్ అని ప్రచారం చేసుకుంటూ ప్రజల్ని మోసం చేస్తున్నారు.కల్తీ... చిరుధాన్యాలు కూడా ఒకప్పుడు నిరుపేదల ఆకలి తీర్చిన చిరుధాన్యాలకు ఇప్పుడు మళ్లీ మహర్షదా మొదలైంది ఆధునిక జీవనంలో ఫాస్ట్ ఫుడ్స్ యుగంలో సైతం ఆరోగ్యానికి కాపాడుకోవాలన్న తపనతో మనలో చాలామంది చిరుధాన్యాలపై నెగ్గుచూపుతున్నారు. యాలు ఆస్వాదిస్తున్నారు. హై బీపీ,షుగర్,గుండె జబ్బులు, అధిక బరువు, స్థూలకాయం వంటి వ్యాధుల దాడిని తట్టుకొని వాటి నుంచి బయటకు పడేందుకు మళ్లీ మన పాత తరం ఆహారపు అలవాట్లవైపు నెగ్గు చూపడమే పరిష్కారమని చిరుధాన్యాలుకల్తీ.. కల్తీ.. ఈ మాట వింటేనే ప్రజల గుండెగుబెల్ మంటోంది.అయినా ప్రజలుచేయగలిగిందేమీ లేక, కల్తీలను కూడాలెక్కచేయకుండా సర్దుకుపోతున్నారు. తానే నీటినుంచి,తినే తిండీ దాకా అన్నీ కల్తీ అనితెలిసినా చేసేదేమీ లేక,కల్తీ అనే పదమేలేకుండా నాలుగు వేళ్లు నోట్లోకి వెళ్లడంలేదంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వాలకు పట్టింపులేదు. చట్టానికి తీరిక లేదు. పట్టుకునేందుకువ్యవస్థలకుసమయం లేదు. దాంతోసామాన్యుడు కల్తీల మీదపోరాటంచేసేశక్తిలేక, ఉరుకుల పరుగుల జీవితంలో తననుతానునిందించుకుంటూ బతుకులీడుస్తున్నాడు. కారణం తన-0-0 అశక్తత. తన అసమర్థత. తన శక్తిహీనత. బతుకుపోరాటంలోనే అలసిపోతున్నసగటు వ్యక్తి వ్యవస్థలమీద పోరాటంచేసేందుకు జంకుతున్నాడు. ఒకప్పుడుతప్పును తప్పని నిలదీసేందుకు వెనుకాడేవారు కాదు. కానిఇప్పుడు తప్పును తప్పని చెప్పడానికివెనుకాడుతున్నాడు.(.) ఒక రకంగా చెప్పాలంటేభయపడుతున్నాడు. మనకెందుకులే అనిపారిపోతున్నాడు. అలా జీవితంలోసర్దుకుపోవడంమేలనుకుంటున్నాడు. పిరికిఅలవాటు చేసుకుంటున్నాడు.తనను సర్దుకుపోవడం మేలనుకుంటున్నాడు. పిరికితనంఅలవాటు చేసుకుంటున్నాడు. తననుతాను మోసంచేసుకుంటున్నాడు. ఇదిసమాజంలో ఏ ఒక్కరి పరిస్థితి కాదు.సామాన్యప్రజల నుంచి మొదలు ప్రభుత్వాలలో కీలకభూమికపోషిస్తున్న పాలకులు కూడాపట్టించుకోవడం మానేశారు.అందుకుకారణాలు కూడా వున్నాయి. రాజకీయపార్టీలకుఫండ్స్ కావాలి. పాలకులకు ఆస్తులుకావాలి.అంటే వ్యాపారులను వసూలుచేసుకోవాలి. అంటేవ్యాపారులు వారికనుసన్నల్లో వుండాలి. ఇంతకు మించిపెద్దగా ఆలోచించడానికి ఏమీ లేదు. అయినా ఆపాలకులేకల్తీని సేవిస్తున్నారు. భుజిస్తున్నారు. పేరు పెద్ద ఊరు దిబ్బఅన్నట్లు మనం ఉదయంలేచిన నుంచి పడుకునే వరకు ప్రతిదీకల్తీనేవాడుతున్నాం. ఉదయం లేచినవెంటనే తాగేనీళ్లు కల్తీ,కాని వాటిని కొనుగోలు చేసి మరీతాగుతున్నాం. మన తాగేకాపీ కల్తీ. టీ కల్తీ. ఆఖరుకు పాలు కల్తీ. పాల విషయానికివస్తేఎలా తయారు చేస్తున్నారో కళ్లకు కట్టినట్లుచూపిస్తున్నారు.కాని పాలకులు ఏంచేయలేకపోతున్నాడు. వాళ్లు కూడాఅవేపాలను



Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707